ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 51 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 3 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు



- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ

### తెలంగాణ అవతరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 2 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉ ద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడం లో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే ..మిగతా 2లో

# తెలంగాణ ఆకాంక్షల మేరకు పాలన

### ఖమ్మం అవతరణోత్సవాల్లో భట్టి

**ఖమ్మంజూన్ 2 (ప్రభాత ఉదయం)**



తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని అన్నారు. తెలంగాణ ఆకాంక్షలకు అనగుణంగా కార్యక్రమాలను తీసుకుని వెళుతున్నామని చెప్పారు. ఎందరో అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణపై దేశంలోని అన్ని రాష్ట్రాలచూపు ఉండేలా చేశామని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భట్టి విక్రమార్క మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భవించి నేటితో 11 ఏళ్లు పూర్తయింది. రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకుని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను తీసుకొచ్చాం. కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తున్నాం. మధిర నియోజకవర్గం బోనకల్ మండలాన్ని రెండో పైలట్ మండలంగా తీసుకున్నాం. రెవెన్యూ శాఖను పటిష్ఠం చేసేందుకు ప్రతి గ్రామానికి పరిపాలనాధికారిని నియమిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డల ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించాం. ప్రస్తుత యాసంగికి బోనస్ చెల్లించనున్నాం. బాలిక పుట్టడం అదృష్టంగా భావించాలని 'మా పాప.. మా ఇంటి మణిదీపం' అనే కార్యక్రమాన్ని చేపట్టాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల పోటీ- పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నాం. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు రానున్నాయి. రింగ్ రోడ్డుకు చర్యలు చేపట్టాం. మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణం చేపడుతున్నాం' అని భట్టివిక్రమార్క వివరించారు.

# ఎకో టౌన్ మోడల్‌తో ప్రేరణ

- మూసీ పునరుజ్జీవనకు అధికా ప్రాధాన్యం
- కిటాక్యూషు నగరాభివృద్ధిని పరిశీలించా
- జపాన్ ప్రతినిధి బృందంతో సీఎం రేవంత్

**హైదరాబాద్, జూన్ 2 (ప్రభాత ఉదయం)**




కితాక్యూషు నగరం ఎకోటౌన్ మోడల్‌తో చాలా ప్రేరణ పొందినట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్‌లోని కితాక్యూషు సిటీ మేయర్ కజుహిసా, జపాన్ బృందంతో ఐటీసీ కాకతీయలో సీఎం సమావేశమయ్యారు. తెలంగాణ, కితాక్యూషు పరస్పర సహకార ఒప్పందంపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచ భాగస్వామ్యంతో రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకెళ్తున్నాం. కితాక్యూషు నగర అభివృద్ధి తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. తెలంగాణ-కితాక్యూషు సహకార ఒప్పందం జరగడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం మూసీ నది అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టుపై మా దృష్టి ఉంది. రాష్ట్ర యువతకు నైపుణ్య కల్పించడం మా ప్రాధాన్యత. హైదరాబాద్-కితాక్యూషు మధ్య విమాన కనెక్టివిటీ-కి ప్రయత్నిస్తున్నాం అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జపాన్ కిటాక్యూషు నగర ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఎలా నిర్మించబడుతున్నాయో వివరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్ర పురోగతిని వేగవంతం చేయడం కోసం, కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పాటు- చేయడమే మా లక్ష్యం అని సీఎం పేర్కొన్నారు. ఎప్రిల్‌లో జపాన్‌ను సందర్శించిన సమయంలో, కిటాక్యూషు నగర అభివృద్ధిని దగ్గర నుంచి పరిశీలించినట్లు- ఆయన తెలిపారు. ఎకో-టౌన్ మోడల్ నాకు గట్టిగా ప్రేరణనిచ్చింది. ఆ ప్రేరణతో హైదరాబాద్‌లో కూడా అలాంటి మోడల్‌ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం అన్నారు. ఈ దిశగా ఇప్పటికే అనేక జపనీస్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై తెలంగాణ ప్రభుత్వం సంతకాలు చేసింది. ఈ ఒప్పందాలు సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాల లక్ష్యం, పట్టణ ఆవిష్కరణలలో భాగస్వామ్యానికి పునాది కానున్నాయి.

# దేశవ్యాప్తంగా 3,961 పాజిటివ్ కేసులు

### 24 గంటల్లో నలుగురు మృతి.. 32కు చేరిన మరణాల సంఖ్య

**న్యూఢిల్లీ, జూన్ 2 (ప్రభాత ఉదయం)**



దేశంలో కరోనా కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ప్రస్తుతం కేసుల సంఖ్య 4వేలకు చేరువలో ఉంది. మొత్తం యాక్టివ్ కేసులు 3,961 ఉన్నాయి. కేరళలో అత్యధికంగా 1435 కరోనా కేసులు నమోదయ్యాయి. కరోనాతో 24 గంటల్లో మరో నలుగురు మృతి చెందారు. ఢిల్లీ, తమిళనాడు, కేరళ, మహరాష్ట్రలో ఒక్కొక్కరు చొప్పున చనిపోయారు. ఢిల్లీలో 22 ఏళ్ల యువతి మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటి వరకు కరోనాతో దేశంలో చనిపోయిన వారి సంఖ్య 32కు చేరుకుంది. ఇదిలా ఉంటే భారత్‌లో కరోనా వైరస్ కొత్త సబ్ వేరియంట్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది. ఎన్‌బీ 1.8.1 వేరియంట్‌ను గుర్తించగా, దాని ప్రభావంపై లోతుగా పరిశోధనలు జరుపుతోంది. ఏడాది క్రితం ఇచ్చిన వ్యాక్సిన్ల నిరధక శక్తి తగ్గిపోవడం, ప్రజలు కోవిడ్ రూల్స్ పాటించకపోవడం వల్లనే కేసులు పెరుగుతున్నట్టు డబ్ల్యూహెచ్‌వో భావిస్తోంది.

# 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను



### 11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్

**హైదరాబాద్, జూన్ 2 (ప్రభాత ఉదయం)**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరోవైపు, ఇవాళ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు.



# నీట్ పరీక్ష వాయిదా

### త్వరలో పరీక్ష తేదీని ప్రకటిస్తామన్న ఎన్‌బీఈ

**న్యూఢిల్లీ, జూన్ 2 (ప్రభాత ఉదయం)**

నీట్ పీజీ ప్రవేశ పరీక్షను దేశంలో వైద్య విద్యలో ఎండీ, ఎంఎస్, పీజీ డిప్లొమా కోర్సుల్లో చేరడానికి నిర్వహిస్తారు. ఈ పరీక్ష ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న వైద్య కళాశాలల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లను భర్తీ చేస్తారు. ఈ పరీక్షను ఎన్‌బీఈ నిర్వహిస్తుంది. ఈ ప్రవేశ పరీక్ష ఫలితాల ఆధారంగా విద్యార్థులకు ర్యాంకులు, సీట్లు కేటాయించబడతాయి. ఈ క్రమంలో నీట్ పీజీ%-%2025 పరీక్షను ఈ నెల 15న నిర్వహించి, వచ్చే నెల 15న ఫలితాలు ప్రకటించాలని ఎన్‌బీఈ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## అభివృద్ధి పథంలో జిల్లా పయనం



పోలీసుల నుండి వందనం స్వీకరిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు



పథకాలు అందుకున్న చిన్నారులతో ఎంపీ డాక్టర్ మల్లు రవి, కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యేలు

**సమగ్ర అభివృద్ధికి నాంది - కొత్త తెలంగాణ రూపురేఖల దిశగా ప్రజా ప్రభుత్వం**
**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ పరవళ్లు - మెమెంటోలతో విద్యార్థులకు ప్రభుత్వం గౌరవం**
**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఢ ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి**

గద్వాల జిల్లా ప్రతినిధి,జూన్2(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలుగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి న్యూ ఢిల్లీ ఢ ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఢ క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదకొండేళ్లు పూర్తయిన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. స్వరాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన నడిగడ్డ వాస్తవ్యులు పాస్యం సర్వ రెడ్డి, కొట్టం వేణుగోపాల్ లతో పాటు తొలి దశ తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరులందరికీ ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో వికసిస్తూ దేశ దృష్టిని ఆకర్షించుతోందని గర్వంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలు, ఉ ద్యమకారులు, స్వరాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రణామాలు తెలిపారు. తెలంగాణను భారతదేశంలోను, ప్రపంచస్థాయిలోను అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047" విజన్‌తో ముందుకు సాగుతోందని తెలిపారు. ఆర్థిక, సామాజిక, పరిపాలనా రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో రూపొందించిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఇటీవల నీతి ఆయోగ్ సమావేశంలో ప్రస్తావించారని తెలిపాటు. పేదల సంక్షేమం,సమగ్ర పాలసీలు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు,పారదర్శక పాలన కీలక అంశాలుగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్, గ్రీన్ ఎనర్జీ,ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్, టూరిజం పాలసీలను రూపొందించిందని తెలిపారు. ఈ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు భగవద్గీత వలె మార్గదర్శకమై,రాష్ట్ర రూపురేఖలను మార్చే శక్తి కలిగి ఉ ందని తెలిపారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రారంభించిందని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఆర్టీసీ ఉచిత ప్రయాణ పథకం ద్వారా ఇప్పటివరకు 1 కోటి 84 లక్షల 20 వేల మంది మహిళలు ప్రయోజనం పొందగా, దీనివల్ల 66 కోట్లు 45 లక్షల 16 వేల 200 రూపాయల విలువైన ప్రయాణాన్ని ఉ చితంగా చేశారని తెలిపారు. ₹500 వంటగ్యాస్ పథకం ద్వారా జిల్లాలో 95 వేల 42 మందికి లబ్ధి కలగడంతో,ప్రభుత్వం 8 కోట్లు 2 లక్షల 57 వేల రూపాయల సబ్సిడీ అందించిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కింద 81,121 కుటుంబాలకు సంబంధించిన 9 లక్షల 43 వేల 949 జీరో బిల్లులపై 24 కోట్లు 39 లక్షల 12 వేల రూపాయల సబ్సిడీ చెల్లించిందని తెలిపారు.మహిళల ఆర్థిక సుస్థిరత కోసం విద్యుత్ ప్లాంట్లు, పెట్రోలు బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వం, శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లు ప్రారంభించింది.మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వగా,ఇప్పటివరకు 150 బస్సులు ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. దేశ వ్యవసాయ చరిత్రలో ఒక మైలురాయిగా, ప్రభుత్వంలోకి వచ్చి కేవలం 8 నెలల్లో 25 లక్షల 35 వేల 964 రైతులకు ₹20,617 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. గద్వాల జిల్లాలో 58,113 రైతులకు ₹513 కోట్లు 99 లక్షలు మాఫీ చేశారు.రైతు భరోసా పథకంలో ఎకరానికి ₹12,000 సహాయం అందిస్తున్నారని తెలిపారు. 2024-25 యాసంగి సీజన్‌లో 1,34,400 రైతులకు ₹140 కోట్లు 96 లక్షలు నేరుగా ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి,24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నారని తెలిపారు.ఈ సీజన్‌లో 75 కొనుగోలు కేంద్రాల ద్వారా, 13,748 మంది రైతుల నుండి 87,065 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 9,875 మంది రైతులకు ₹146 కోట్లు 39 లక్షలు జమ చేశారని తెలిపారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు ₹10,000 పరిహారం అందిస్తున్నారని తెలిపారు. సన్న వరి ధాన్యానికి క్వింటాల్‌కు ₹500 బోనస్గా 54,798 మెట్రిక్ టన్నుల ధాన్యానికి ₹27 కోట్లు 39 లక్షలు రైతులకు చెల్లించినట్లు తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి ₹12,000 ఆర్థిక సాయం అందిస్తున్నారని తెలిపారు. పేదల ఆకలి తీర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లు,సన్న బియ్యం పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ జూన్‌లో మూడు నెలల ఉచిత రేషన్ సన్న బియ్యం ముందుగానే పంపిణీ చేయనునట్లు తెలిపారు. తెలంగాణ సంక్షేమంతో పాటు సామాజిక న్యాయానికి దేశానికి దిశానిర్దేశం చేస్తోందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణకు ఘనత లభించిందని తెలిపారు. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. యువత భవిష్యత్తుకు గ్యారెంటీగా 60,000 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి, 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, లక్ష ప్రయివేటు ఉద్యోగాలు సృష్టిస్తోందని తెలిపారు. రాజీవ్ అభయ హస్తం' కింద సివిల్స్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యం పెట్టుకుందని తెలిపారు. విద్యలో విప్లవాత్మక మార్పులలో భాగంగా, గద్వాల జిల్లాలో %ూాజ% ఉత్తీర్ణత 2024లో 81.38% నుంచి 2025లో 91.74%గత ఏడాది కంటే ఎక్కువ మంది విద్యార్థుల ఉత్తీర్ణత 10.36% గణనీయముగా పెంచడము జరిగిందని తెలిపారు. 25 ఎకరాల్లో యంగ్ ఇండియా మోడల్ స్కూళ్ల కోసం 58 పాఠశాలలు నిర్మిస్తోందని తెలిపారు.గద్వాల జిల్లాలో కొత్త మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి వైద్య విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుందని తెలిపారు. విద్యా అభివృద్ధికి విద్యా కమిషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున,మొత్తం 4.5 లక్షల ఇళ్ల నిర్మాణ లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం జరుగుతోందని తెలిపారు. గిరిజనుల కోసం 10,000 గృహాలు,సాగునీరు, విద్యుత్ కోసం ఇందిర సౌర గిరి జల వికాసం ప్రారంభించిందని తెలిపారు. సమగ్ర భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం%-%2025"ని తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ భూములను పరిరక్షించడమే కాక,పాతనాటి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని అన్నారు. వ్యవసాయ భూముల కొనుగోలు, అమ్మకాల ప్రక్రియను సులభతరం చేస్తుందని తెలిపారు.ఈ చట్టం అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పైలట్‌గా 4 రెవెన్యూ మండలాల్లోని 4 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా, తరువాతి దశలో గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలో కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహించబడినట్టు చెప్పారు. జూన్ 3 నుండి 20 వరకు రాష్ట్రంలోని మిగిలిన రెవెన్యూ గ్రామాలన్నింటిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రెవెన్యూ సమస్య రహిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటోందన్నారు. భూ భారతిలో 43,670 భూ సమస్యలు పరిష్కరించబడ్డాయని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. మెట్రో రైలు విస్తరణ ప్రారంభించామనీ, జీహెచ్ఎంసీలో కంటోన్మెంట్ విలీనం ప్రజల చిరకాల కోరికను నెరవేర్చామన్నారు.ఫ్యూచర్ సిటీ పేరుతో 30 వేల ఎకరాల్లో కొత్త నగర నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అభివృద్ధి ప్రణాళికలో రాష్ట్రాన్ని మూడు జోన్లుగా %-% కోర్ అర్బన్, అర్బన్, రూరల్ తెలంగాణగా వర్గీకరించామన్నారు. విదేశీ పర్యటనల ద్వారా అమెరికా, దావోస్,జపాన్,కొరియా,సింగపూర్ లలో భారీ పెట్టుబడులు తెచ్చినట్టు చెప్పారు. హైదరాబాద్ వేదికగా %ూ×% గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా, ప్రపంచ సుందరి పోటీలు విజయవంతంగా నిర్వహించామన్నారు. అనంతరం బాల భవన్, బాల్ సదన్ విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించి అలరించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ సహకారంతో రైతులకు విత్తన ఉత్పత్తి కొరకు నాణ్యమైన ఫౌండేషన్ విత్తనాలను ఉచితంగా అందజేశారు.విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల నుండి పదవ తరగతి పరీక్షల్లో 550 మార్కులపైగా సాధించిన 34 విద్యార్థులకు మేమెంటో అందజేశారు.100 శాతం ఫలితాలు సాధించిన 31 ప్రభుత్వ , రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మెమెంటోలతో సన్మానం చేశారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ పై 'శకటం' ద్వారా అవగాహన కల్పించారు. తదనంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అలంపూర్ శాసన సభ్యులు పరిశీలించారు. అంతకు ముందు స్మృతి వనంలోని అమరవీరుల స్మారక స్థూపానికి మరియు జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమములో తమ ప్రాణాలను అర్పించిన పాస్యం సర్వ రెడ్డి, కొట్టం వేణుగోపాల్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ రావు, ఆర్డీఓ అలివేలు, గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడప్ప, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న జితేందర్ రెడ్డి



సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్ సంతోష్



వేడుకల్లో ప్రసంగిస్తున్న ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి

### తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని

## జాతీయ జెండాను ఆవిష్కరించిన బండి రమేష్

కూకట్‌పల్లి,జూన్ 2 (ప్రభాత ఉ దయం) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి డివిజన్ దయారుగుడా, ప్రగతినగర్ లలో కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్, గోట్టిముక్కల వెంకటేశ్వర రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసి నియోజకవర్గం ప్రజలకు, రాష్ట్ర ప్రజలందరికి శు భాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల దేశాల్, పుష్పరెడ్డి, తూము వేణు, మేకల సుదర్శన్, సంజీవరావు, అనిల్ కుమార్, బొట్టు రాజు, బచ్చలి రవి, గోవింద్ గౌడ్, కావేటి నాగార్జున, శివాచౌదరి, కృష్ణవేణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ అందేలా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

**రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



వేడుకల్లో జాతీయ జెండాకు వందనం స్వీకరిస్తున్న మంత్రి సీతక్క

వరంగల్ జూన్ 2, (ప్రభాత ఉదయం బ్యూరో): ములుగు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న అధికారుల సేవలను ఎన్నటికీ మర్చిపోలేమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సోమవారం 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తంగడి మైదానంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర , జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం పోలీసు వందనము స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ప్రజలను ఉద్దేశించి సీతక్క మాట్లాడుతూ పేదల సంక్షేమం, సమగ్ర పాలసీ ల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్ లక్ష్యాలను సాధించడానికి తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ పేరుతో ముందుకు సాగుతున్నదని, ఈ డివిజన్ డాక్యుమెంట్ భవిష్యత్తు తెలంగాణకు భగవద్గీతగా మారి తెలంగాణ రాష్ట్ర రూపు రేఖలు మార్చేస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో పలు పథకాలను అందచేయడం జరుగుతుందని, దీంతో పాటు మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణం చేయడానికి మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. అంతేకాకుండా ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలని లక్ష్యంతో 500 రూపాయలకే వంట గ్యాస్ అందచేయడం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తును అందించడం జరుగుతున్నదని అన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారి పిల్లలకు బాలామృతం అందజేయడం జరుగుతుందని, గతంలో వికలాంగులను గుర్తించడం కోసం ఏడు రకాల వైఫల్యాలు మాత్రమే సదరం క్యాంపుల్లో గుర్తించగా నేడు 21 రకాల వైకల్యాలను గుర్తించి గుర్తింపు పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ పథకం ద్వారా పేదలకు ఒక లక్ష 116 రూపాయలు అందించడం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పేదలకు పని దినాలు కల్పించడం, రైతు రుణమాఫీ కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. పౌరసరఫరాల శాఖ ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, ఈ నెల ఒకటో తేదీ నుండి ఆగస్టు వరకు మూడు నెలలకు సరిపడా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఎస్సీ వర్గీకరణ చేయడంతో పాటు రాష్ట్రంలో కుల గణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఒక సంవత్సరంలోనే రాష్ట్రంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు ప్రైవేటు రంగంలో లక్ష ఉ ద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అన్ని కులాల విద్యార్థినీ విద్యార్థులు ఒకే చోట విద్యాభ్యాసం చేయడానికి యంగ్ ఇండియా సమీకృత నిర్మించడం జరుగుతున్నదని, నిరుపేదలకు సొంతింటి కల నిజం చేయాలన్న ఉద్దేశంతో 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం చురుకుగా కొనసాగుతున్నదని, గిరిజనుల భూములకు సాగునీరు, విద్యుత్ సదుపాయం కల్పించడం కోసం ఇందిరా సౌర గిరిజల వికాసం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ప్రపంచ సుందరీమణుల పోటీలను రాష్ట్రంలో నిర్వహించి విజయం సాధించడంతో పాటు 33 దేశాల సుందరిమణులు యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భూ భారతి చట్టం తెచ్చి రైతులకు ఇబ్బందులు కలగకుండా పట్టాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో నూతనంగా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వం వైద్యశాలల ద్వారా మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతుందని అన్నారు. గిరిజన అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రహదారులు భవనాల శాఖ ద్వారా పలు రకాల భవనాలను నిర్మించడంతో పాటు లింక్ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేస్తున్నామని, నూతన కలెక్టర్ భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అటవీ శాఖ ద్వారా జిల్లాలో బ్లాక్ బెర్రీ ఐలాండ్ అరణ్య క్యాంప్, లక్నవరం జంగిల్ క్యాంప్, ట్రెక్కింగ్ మార్గాలు, బోగత జలపాతం, రాక్షస గుహలతో పాటు పలుచోట పర్యాటక ప్రాంతాలను ఏర్పాటు చేసి దేశ విదేశాలను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దడం జరిగిందని వివరించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని, రానున్న రోజులలో జిల్లా అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని సీతక్క తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు

**మొదటి పేజీ తరువాయి...**

మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా..స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయిని తెలిపారు.



హైదర్ గూడ లో జాతీయ పతకాన్ని ఎగుర వేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, చిత్రం లో టీడీపీ నాయకులు మ్యాడమ్ రామేశ్వర్ రావు, కార్పొరేటర్ ఎం సంగీత , కొండమీది హరినాథ్ తదితరులు



రాజేంద్రనగర్ ఏ ఆర్ ఐ వద్ద జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ యాదవ్. చిత్రంలో ఉద్యోగ సంఘాల నాయకులు



సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం ముందు జెండా ఎగురవేస్తున్న ఆ పార్టీ సీనియర్ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, తదితరులు



మైలార్ దేవుపల్లి డివిజన్ -2 లో జెండా ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు జోగి రవి, సూరెడ్డి వినయ్ రెడ్డి, అడికె జనార్దన్, రావుల భాస్కర్, పి సంతు గౌడ్ తదితరులు



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగుర వేసిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, తదితరులు



మైలార్ దేవుపల్లి లో బి ఆర్ ఎస్ జెండా ఎగురవేస్తున్న మాజీ కౌన్సిలర్, బి ఆర్ ఎస్ నేత ఎస్ వెంకటేశ్ తదితరులు



రాజేంద్రనగర్ జలమండలి కార్యాలయం ఆవరణలో జెండా ఎగురవేస్తున్న డిప్యూటీ జనరల్ మేనేజర్ ఖాజా జోహ్వర్ అలీ తదితరులు



హైదర్ గూడ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించిన టీ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం రామేశ్వర్ రావు, తదితరులు



ఎర్ర బోడ చౌరస్తా లో జెండా ఎగురవేస్తున్న బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పి. మల్లేష్ యాదవ్, చిత్రంలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పి సందీప్ ముదిరాజ్, తదితరులు



ఉడం గడ్డ బస్తీలో జెండా ఎగురవేస్తున్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ సదాలక్ష్మి

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బుద్వేల్, జూన్ 2(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ లో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ పార్టీల నాయకులు, అధికారులు వాడవాడలా జాతీయ పతాకాలతో పాటు పార్టీ జెండాలను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు.

# పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్

### ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్

వరంగల్ జూన్ 2, (ప్రభాత ఉదయం బ్యూరో): ఉమ్మడి వరంగల్ జిల్లా వర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట మండల, టౌన్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని, ఒక తోబుట్టువు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్



చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారని, గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నామని, గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు ఎంతగానో ఇండ్ల కోసం ఎదురు చూశారని,ప్రజాప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఇండ్ల పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇండ్ల మంజూరు పత్రాలను అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జెడ్పీ సీఈఓ, డిసివో, హౌసింగ్ పీడీ, ఎమ్మార్వో ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



రైతులకు విత్తనాలు అందచేస్తున్న ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, వర్సిటీ ఉన్నతాధికారులు డాక్టర్ ఎం బల రామ్ తదితరులు

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ

# నాణ్యమైన విత్తన పంపిణీ ప్రారంభం

### ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య.

బుద్వేల్, జూన్ 2 (ప్రభాత ఉదయం) : 12వ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపట్టిన "గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనం" కార్యక్రమం సోమవారం లాంచనం గా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం అయింది, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ఎంపిక చేసిన పది మంది రైతులకు నాణ్యమైన విత్తన కిట్లను అందజేశారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య మంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి , రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ల సమక్షంలో ఎంపిక చేసిన పదిమంది అభ్యుదయ రైతులకు విశ్వవిద్యాలయం రూపొందించిన నాణ్యమైన విత్తన కిట్లను అందజేశారు.

#### వివిధ జిల్లాలలో......

రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఆయ ఆయా జిల్లాల కలెక్టర్ల సమక్షంలో, కొన్ని నియోజకవర్గాల్లో సంబంధిత శాసనసభ్యులు ఎంపిక చేసిన సుమారు 300 మంది అభ్యుదయ రైతులకు సోమవారం విత్తన కిట్లను పంపిణీ చేయడం జరిగింది,

వరంగల్ జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ లో దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనరసింహ, ములుగు జిల్లాల్లో సీతక్క, మహబూబ్ నగర్ జిల్లాలో జూపల్లి కృష్ణారావు, సిద్ధిపేట జిల్లాలో పొన్నం ప్రభాకర్, నాగర్ కర్నూలు జిల్లాలో జి. చిన్నారెడ్డి, ప్రభుత్వ విప్ లు, కార్పొరేషన్ చైర్మన్ లు, మంచిర్యాల జిల్లాల్లో హర్కర వేణుగోపాల్ పాల్గొని విత్తన పంపిణీ చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం తలపెట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో సుమారుగా 11 వేల గ్రామాల్లోని 40 వేల మంది అభ్యుదయ రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తన పంపిణీ కార్యక్రమం ద్వారా విత్తనాన్ని అందజేయనున్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వివిధ జిల్లాలలో విత్తనాలను అందుకున్న సుమారు 300 మంది రైతులు పోనూ, ఎంపిక చేసిన మిగతా రైతులకు మూడవ తేదీ న స్థానిక రైతు వేదికల ద్వారా ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారుల సమక్షంలో ఈ విత్తన కిట్లను అందజేస్తారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి గోపి వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు , సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బందికి ఉపకులపతి ధన్యవాదాలు తెలియజేశారు.





ఎం శ్రీచరణ్, నంద కిషోర్ లను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ యాజమాన్యం

## 10వ తరగతిలో స్కూల్ టాపర్‌లుగా నిలిచిన వారికి సన్మానం

బుద్వేల్, జూన్ 2(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ లో 10వ తరగతిలో టాపర్ లుగా నిలిచిన ఎం శ్రీ చరణ్, నందకిషోర్ లను సోమవారం పాఠశాల కరస్పాండెంట్ పి జగన్మోహన్ రెడ్డి , పి అనితారెడ్డిల ఆధ్వర్యంలో సన్మానించారు. ఇరువురు విద్యార్థులు భవిష్యత్తు లో బాగా రాణించాలని భగవంతుణ్ణి వేడుకున్నారు. సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగలక్ష్మి, ఫరహత్ నాజ్, సుజాత, షాహిదా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంఎ నయీమ్



చల్లా నర్సింహారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న ఎం ఎ నయీమ్

బుద్వేల్, జూన్2( ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజేం ద్రనగర్ కు చెందిన ఎం. ఎ నయీమ్ నియమితులైనారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి నయీమ్ కు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ఎం ఎ నయీమ్ ను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సిం హ్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎం. ఎ నయీమ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పార్టీ పదవి అప్పగించిన జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. గతంలో ఎం ఎ నయీం సుదీర్ఘ కాలం పాటు రాజేంద్రనగర్ తాలూకా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ గా కొనసాగారు. పదవి విరమణ అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీ లో చేరారు.



## పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

వరంగల్ జూన్ 2 ,(ప్రభాత ఉదయం బ్యూరో): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హన్మకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర మంత్రి కొండ సురేఖ తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, నగర సిపి సన్ ప్రీత్ సింగ్, జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాఖడే, ఇంచార్జీ అదనపు కలెక్టర్లు వైవి గణేష్ , మేన శ్రీను , ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో క్రైస్తవుల సోదరులకు ఇచ్చిన మాట నిలబెట్టున్న ఎమ్మెల్యే నాగరాజు, నాయిని

### జిల్లా ఎమ్మెల్యేల సమిష్టి కృషి వలన క్రైస్తవ స్మశాన వాటికకు 3 ఎకరాల భూమి కేటాయింపు

### సిబిఎస్ చర్చ్ లో అందరి సమక్షంలో సంఘ కాపరులకు జీఓ కాపీని అందించిన ఎంపీ కావ్య ,ఎమ్మెల్యేలు నాయిని,కే ఆర్ నాగరాజ్



వరంగల్ జూన్ 2, (ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలోని హన్మకొండ సెయింట్ బాప్టిస్ట్ చర్చ్ లో జరిగిన వరంగల్ పశ్చిమ క్రైస్తవ సమాజము ఏర్పాటు చేసిన కృతజ్ఞత అభినందన సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ ఎంపీ కడియం కావ్య , వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యేలు నాగరాజు, నాయిని ఎంపీ కడియం కావ్య కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నా గెలుపు లో క్రైస్తవ సోదరుల కృషి ఎంతగానో ఉందనీ, ప్రజా ప్రభుత్వంలో నిత్యం ప్రజల సమస్యల పరిష్కారినికి పాటు పడుతున్నాం అన్నారు..క్రైస్తవుల సోదరుల సహాయ సహకారాలతో ఎమ్మెల్యేగా విజయం సాధించిన మీరిచ్చిన గెలుపులో మీకోసం శ్రమించడం గొప్ప అవకాశం భావించమన్నా రు .గెలిచిన 16 నెలల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చి ప్రజల ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని కులాలకు,మతాలకు సమానంగా అభివృద్ధి చేస్తాం అన్నారు. సమిష్టి కృషి ఫలితమే 3 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి కేటాయించడం నా నియోజకవర్గం మడికొండలో స్థలం కేటాయించడం ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని,గత పాలకుల హయాంలో జరగని అభివృద్ధి పనులు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు,ఎంపీ ప్రభుత్వం అందజేసిన 3 ఎకరాల జీఓ కాపీని చర్చి పెద్దలకు,సంఘ కాపరులకు అందజేశారు. తమ మత విశ్వాసుల ఏళ్ల నిరీక్షణ ఫలించిన సందర్భంగా సంఘపెద్దలు,కాపరులు ఎమ్మెల్యేలను సన్మానించుకొని తమ కృతజ్ఞతను చాటుకున్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# కాజీపేట రైల్వే జంక్షన్ బలోపేతానికి ఫలించిన ఎంపీ కృషి

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తుల పట్ల సాలుకూలంగా స్పందించిన రైల్వే జీఎం**

**కాజీపేట రైల్వే ఉద్యోగుల భర్తీకి రైల్వే గ్రీన్ సిగ్నల్**

**కాజీపేట రన్నింగ్ డిపో సిబ్బందిని తరలింపు నిలిపివేసిన రైల్వే అధికారులు**

**రైల్వే బస్టాండు స్థల కేటాయింపు విషయంలో ఎంపీ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన రైల్వే జిఎం**

**బస్టాండు నిర్మాణానికి కావాల్సిన ప్రత్యామ్నయ స్థల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం**



వరంగల్ జూన్ 2, ( ప్రభాత ఉదయం బ్యూరో): కాజీపేట జంక్షన్ ప్రాముఖ్యతను తగ్గకుండా చూడాలన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల రైల్వే జిఎం సానుకూలంగా స్పందించారు. గతంలో కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని విజయవాడ ఇతర ప్రాంతాలకు బదిలీ చేయకూడదన్నారు. ఉద్యోగులకు భర్తీని సైతం నిలిపివేయడంతో ఉద్యోగులపై భారం పడుతుందన్న విషయాన్ని రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ దృష్టికి ఎంపీ తీసుకువెళ్లారు. ఈ మేరకు త్వరలోనే ఉద్యోగాలు భర్తీ చేస్తామని రైల్వే జిఎం అరుణ్ కుమార్ ఎంపీకి వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్ ప్రాముఖ్యతను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ ఎంపీ కలెక్టర్ కడియం కావ్య అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ బలోపేతానికి కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. కాజీపేట రైల్వే బస్టాండ్ నిర్మాణం కొరకు త్వరితగతిన స్థల కేటాయింపు నిర్ణయం తీసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రైల్వే జీఎం కువిజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రైల్వే జీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలియజేశారు. రైల్వే విస్తరణ, వారి అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వ సమాన విలువ గల భూమిని కేటాయించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చూపిన భూమిని విషయంలో రైల్వే అధికారులు ఆమోదం తెలిపితే త్వరితగతిన రైల్వే బస్టాండ్ పనులు వేగంగా జరుగుతాయని తెలియజేశారు. బస్టాండ్ ఏర్పాటుతో ప్రయాణికులకు మరిన్ని మెరుగైన రవాణా సేవలు అందించబడతాయి అన్నారు.

# ఎంపి మల్లు రవిపై అధిష్టానంకి ఫిర్యాదు చేస్తాం

**జిల్లా ఎన్ఎస్ యు ఐ అధ్యక్షులు వెంకటేష్**
**బి ఆర్ ఎస్ నాయకులను ప్రోత్సహిస్తున్న ఎంపీ మల్లు రవి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 2 (ప్రభాత ఉదయం): ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులను ప్రోత్సహించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన నాయకులు, కార్యకర్తలను నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి విస్మరిస్తున్నారని గద్వాల జిల్లా యన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ఆరోపించారు. సోమవారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో పర్యటించిన నాగర్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అలంపూర్ బి ఆర్ ఎస్ శాసనసభ్యులు విజేయుడును వెంట పెట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించడం చాల బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీనియర్ నాయకులు గా గుర్తించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగిస్తే, నిన్ననే బాధ్యతలు స్వికరించి ఈరోజే క్రమశిక్షణ తప్పి జిల్లాలో బి ఆర్ ఎస్ నాయకులను ప్రోత్సహిస్తూ తిరగడం ఏంటని, అలాగే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఓటమి కి బి ఆర్ ఎస్ నాయకులు చేసిన కుట్రలకు జిల్లా లో కాంగ్రెస్ ఓటమి తో కాంగ్రెస్ కార్యకర్తలు కుంగి పోయారన్నారు. మన నాయకుల ఓటమికి కారణమైన నాయకులతో ములకత్ కావడం ఏంటని అలా కలవడం వల్ల కార్యకర్తల్లో పార్టీ పై విశ్వాసం దెబ్బతింటుందన్నారు.కొంతమంది బి ఆర్ ఎస్ పార్టీలో ఉన్న నాయకులు కాంట్రాక్ట్ లు చేసి బిల్లులు రాకపోతే 10 కమిషన్ తీసుకోని కోట్ల రూపాయల బిల్లులు చేయించిన నాయకుడు మల్లు రవి దానికి సంబందించిన అన్ని ఆధారాలు న్నాయన్నారు. ఈ విషయంపై అధిష్టానం కు పిర్యాదు చేస్తా మన్నారు.ఎన్నికల సమయం లో అహర్నిశలు, కష్టపడి పార్టీ కి అభ్యర్థి కి పనిచేస్తే పక్క పార్టీ నాయకులను ప్రోత్సహిస్తాం, నెత్తినపెట్టుకొని ఊరేగుతాం, కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరిక చేస్తున్నాం. తొందర్లోనే అధిష్టానం కి ఎంపి రవిపై ఫిర్యాదు చేస్తామన్నారు.

# జలమండలిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఖైరతాబాద్, జూన్ 2(ప్రభాత ఉదయం) జలమండలిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన జలమండలి అధికారులు, ఉద్యోగులు, వినియోగదారులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్, ఆపరేషన్స్ డైరెక్టర్లు వీఎల్ ప్రవీణ్ కుమార్, అమరేందర్ రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్లు సుదర్శన్ శ్రీధర్, పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, సీజీఎంలు, జీఎంలు తదితరులు పాల్గొన్నారు.నగరంలోని వివిధ జలమండలి డివిజన్, సెక్షన్ కార్యాలయాల్లోనూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జలమండలి అధికారులు, ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.


జలమండలి కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాకు వందనం స్వీకరిస్తున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి


ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి

# వరంగల్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు**


వేడుకల్లో అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వరంగల్ జూన్ 2,( ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మైదానంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు. అంతకుముందు ఖిలా వరంగల్ మధ్యకోటలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, కలిసి స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాగరాజు, ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ సారయ్య చేతులమీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలియజేస్తూ ప్రదర్శించిన శకటాలు, ఏర్పాటుచేసిన స్టాల్స్ లను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు మంత్రి శ్రీనివాసరెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి, ఎం ఎల్ సి లు బస్వరాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల నూతన ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎల్. అలివేలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 2(ప్రభాత ఉదయం) గద్వాల డివిజన్ నూతన ఆర్డీవో గా సోమవారం ఎల్. అలివేలు బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న గద్వాల డివిజన్ ఆర్డీవో పోస్టులో ప్రభుత్వం బదిలీపై ఆమెను నియమించడం జరిగింది. ప్రస్తుతం అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు నుండి ఆమె బాధ్యతలను స్వీకరించారు. ఇంతకు ముందు వరంగల్ జిల్లా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ లో డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకెను అందజేశారు.


అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నూతన ఆర్డీవో అలివేలు

# ఐఐటీలో ర్యాంకు సాధించిన గద్వాల విద్యార్థినీ దీక్షిత



గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 2 ( ప్రభాత ఉదయం)జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఐఐటీలో గద్వాల వాసి మంచి ర్యాంకు సాధించింది. దేశంలోని 23 ఐఐటీల్లో బీటెక్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్(బీఎస్), ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు సోమవారం (జూన్ 2) విడుదలైన సంగతి తెలిసిందే. మే 18న ఈ పరీక్ష నిర్వహించగా.. సోమవారం ఉదయం ఫలితాలను ఐఐటీ కాన్పూర్ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా మొత్తం 1.80 లక్షల మంది పరీక్ష జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసినట్లు సమాచారం. మొత్తం 360 మార్కులకు ఈ పరీక్ష నిర్వహించారు. తాజాగా విడుదలైన ఐఐటీ అడ్వాన్స్ -2025 ఫలితాలలో గద్వాల మండలం సంగాల గ్రామానికి చెందిన దీక్షిత మంచి ర్యాంకు సాధించింది. మేధావుల ఫోరం జిల్లా కన్వీనర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు జమున ల కుమార్తె దీక్షిత ఐఐటీ లో 4,400 ర్యాంకు సాధించింది. టాప్ 8 కళాశాలలో మంచి బ్రాంచ్ దక్కే అవకాశం ఉంది. జనవరి లో వెలువడిన జేఈఈ మేయిన్స్ ఫలితాలలో కూడా 99.49 శాతం ఉత్తీర్ణతబ సాధించింది. ఐఐటి లో మంచి ర్యాంకు సాధించడానికి తనకు సహకారం అందించిన ఉమ్మడి రాష్ట్రాల్లో ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గా పేరుపొందిన తన బాబాయ్ మహేశ్వర్ రెడ్డి, పెద్ద నాన్నలు సంగాల గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన ప్రాథమిక విద్యాభ్యాసం గద్వాలలోని కాకతీయ పాఠశాల లో, ఇంటర్ హైదరబాద్ లోని నారాయణ కాలేజీ లో పూర్తి చేసినట్లు తన లక్ష్యం సివిల్స్ సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకవస్తానని ఆమె తెలిపింది.


రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో డాక్టర్ అంబేద్కర్, జాతిపిత గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# రామకృష్ణాపురం గ్రామంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

కొత్తకోట, జూన్ 2(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా రామకృష్ణాపురం గ్రామం లో గ్రామపంచాయతీ జాతీయ జెండా జెండా ఎగురవేసి స్థానిక నాయకులు వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని మహాత్మా గాంధీ ,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం గ్రామ పాఠశాల , అంగన్వాడీ టీచర్లు ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో జెండా పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు , ప్రజలు, యువకులు పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకొని అమరవీరులకు నివాళులర్పించారు.



గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రాష్ట్ర అవతరణ వేడుకల్లో జాతీయ జెండా ఎగురవేస్తున్న నాయకులు


వనపర్తి లో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మార్కెట్ యాడ్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్

# వనపర్తి జిల్లా కేంద్రంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

కొత్తకోట, జూన్ 2(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం జరిగిన కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పాల్గొనడానికి వచ్చిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం , వనపర్తి జిల్లా కలెక్టర్ సురభి కి పుష్పగుచ్ఛమిచ్చి వనపర్తి రోడ్ మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు పాపయ్య గారి కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి ,చర్లపల్లి మాజీ సర్పంచ్ సూది రెడ్డి శేఖర్ రెడ్డి, ముజీబ్, యాదగిరి రెడ్డి, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు .



# తెలంగాణ రాష్ట్రం సాధన కోసం బలిదానమైన అమరుల త్యాగాలను మరువలేము

**పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**

కూకట్‌పల్లి,జూన్ 2 (ప్రభాత ఉదయం) తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం బరిధానమైన అమరుల త్యాగాలను మరవలేమని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం శ్రీ భవాని భవన్ నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది అమరుల త్యాగ ఫలమే నేడు మనము అనుభవిస్తున్నాం అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసుకున్న అమరుల త్యాగాలను స్మరించుకునే రోజు అని అదేవిధంగా అమరుల త్యాగాల ఫలితం తో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు నాగప్ప, అధ్యక్షుడు బాలయ్య, రెడ్డి సంక్షేమ సంఘం చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ కార్ల తిరుపతి రెడ్డి, కోశాధికారి చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వెంకట రెడ్డి, కృష్ణా రెడ్డి, ఎం డి యూసుఫ్, ఎల్లా రెడ్డి, ఆరోగ్యం, వేణు, సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608